విశాలాంధ్ర గుంటూరు జిల్లా

స్పందన సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-చేబ్రోలు: స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గోపాల్‌కృష్ణ పేర్కొన్నారు. కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ గ్రామాల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకురావటం వలన పరిష్కరిస్తామన్నారు. స్పందన కార్యక్రమానికి ఒక దరకాస్తు మాత్రమే వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'జీవీఆర్ అండ్ ఎస్'లో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక 'జీవీఆర్ అండ్ ఎస్' కళాశాలలో ట్యాగ్ టెక్నాలజీ, డైకిన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూస్‌లో విద్యార్థి, విద్యార్థులకు ఉద్యోగ నియామక ప్రక్రియ జరిగింది. ఈ నియామకాలలో 78శాతం విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్.సింధూర, డాక్టర్ ఎన్.చైతన్య ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత ఆలోచనలు, ఉన్నత లక్ష్యాలవైపు విద్యార్థులను తీసుకొని వెళతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కరీమున్నీసా, కళాశాల డీన్ డాక్టర్ బి.వరప్రసాద్, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్. కే. రమేష్ బాబు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కుశాల్ కుమార్, హెచ్ఆర్ ఏ.శివ కోటయ్య చారి, కళాశాల టీపీవో వి.ప్రశాంత్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాట యోధుడు గద్దర్

విశాలాంధ్ర-పొన్నూరు : ప్రజా గాయకుడు, విప్లవ దర్శినికుడు కామ్రేడ్ గద్దర్ అకాల మరణం యావత్ ఉద్యమ ప్రపంచానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి రామారావు అన్నారు. సోమవారం పొన్నూరు సీపీఐ కార్యాలయంలో గద్దర్‌కు సంతాప సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎంఎల్) నాయకులు పరుశురామయ్య అధ్యక్షత వహించారు. ఆరేటి మాట్లాడుతూ దళిత పీడిత అణగారిన వర్గాల వారి కోసం తన ఉద్యోగ బాధ్యతలను విడనాడి జనం కోసం గజ్జ కట్టి గొంతునే ఊపిరిగా ఎన్నో ఉద్యమాలకు స్ఫూర్తి నిలిపిన గద్దర్ కార్మిక ప్రపంచానికి ఒక నిదర్శనం అని కొనియాడారు. యన పోరాట పట్టిమను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని కార్మిక హక్కులకై కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గుంటూరు ఏడుకొండలు, ధనుంజయ్ రావు, శ్రీను, టైలరింగ్ యూనియన్ నాయకులు షేక్ బాబు, పాండురంగారావు, సుబ్బారావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 'నా భూమి-నా దేశం'

విశాలాంధ్ర-పొన్నూరు : దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన వీరుల స్మరించుకోవడం మనందరి బాధ్యత దానిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాదీక అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9 నుంచి 15 వరకు నా భూమి-నా దేశం, నేల తల్లికి వందనం, వీరులకు వందనం కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని పొన్నూరు ఎంపీడీవో శ్రీనివాసరావు సోమవారం మీడియాకు తెలిపారు. వారం రోజులు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని సూచించారు.

గద్దర్‌కు రాష్ట్ర మాల మహాసభ నివాళి

విశాలాంధ్ర-పొన్నూరు : ప్రజా గాయకుడు, పాటల తూట, కవి, విప్లవకారుడు గద్దర్ భౌతికకాయానికి రాష్ట్ర మాల మహసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, ప్రముఖ ప్రజా కవి జయరాజ్ సోమవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో వందన జోహార్లు అర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో చేసిన ప్రయాణాన్ని ఈ సందర్భంగా మల్లెల వెంకట్రావు, కవి జయరాజ్ స్మరించుకున్నారు.

యోగాసన పోటీల్లో విజ్ఞాన్స్ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన విద్యార్థులు యోగాసన పోటీల్లో సత్తాచాటారని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు, ప్రకాశం జిల్లాలు నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన చాంపియన్‌షిప్‌లో రిథమిక్ పేయిర్, ట్రెడిషనల్ యోగాసన, ఆర్టిస్టిక్ యోగ సోలో వంటి విభాగాల్లో పాల్గొని 13 మొదటి స్థానాలు, 5 ద్వితీయ స్థానాలు, 1 తృతీయ స్థానాలు సాధించి సర్టిఫికెట్లను పొందా రు. మొదటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులందరూ రాష్ట్రస్థాయి యోగాసన చాంపియన్‌షిప్ పోటీలకు కూడా అర్హత సాధించారని తెలియజేసారు. విద్యార్థులను వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అభినందించారు.

పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహానగర్ అధ్యక్షులు లయన్ ఎన్వీ గుప్త మాట్లాడుతూ మనిషి మనుగడకు, శరీరాన్ని కాపాడుకునేందుకు వస్త్రాలు చాలా అవసరమని అన్నారు. అలాంటి వస్త్రనేతలు ప్రస్తుతం చాలా ఇబ్బందులుపడుతు న్నారని, ప్రతిఒక్కరూ చేనేత దుస్తులు ధరించడం ద్వారా చేనేతల అభివృద్ధికి దోహదం చేసిన వారం అవుతామని అన్నారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.బుజ్జి బాబు మాట్లాడుతూ కాకుమాను జోజప్ప ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా 200 పుస్తకాలు, 400 పెన్నులను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు కె.నాగేశ్వరరావు, సెక్రటరి ఉమామహేశ్వర రావు, బెనర్జీ, పాఠశాల ఉపాధ్యాయులు డీవీ రమణమ్మ, పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకిచ్చిన హామీలు నెరవేర్చాలి: జంగాల

విశాలాంధ్ర-గుంటూరు : అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఈ నెల 15వ తేది నాటికి అమలు జరిపి ఆత్మహత్యల నుంచి బాధితులను ఆదుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో డీఆర్వో చంద్రశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ అసోసియేషన్ 2017లో విజయవాడ కేంద్రంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న నేపథ్యంలో అప్పుడున్న టీడీపీ ప్రభుత్వం మరణించిన బాధితులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తే జగన్‌మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తానని హామీ ఇచ్చారని, నేడు అవి నీటి బుడగలుగానే మిగిలాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మీరు కట్టిన డబ్బు మొత్తాన్ని టెక్నికల్‌గా ఎన్ని సమస్యలున్నా వాటిని అధిగమించి మీకు ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే రూ.20 వేల లోపు ఉన్నవారికి ఇస్తానని చెప్పి కొంతమందికి ఇచ్చి మిగతా వారికి మొండి చెయ్యి చూపించారని అన్నారు. ఇంకా 11 లక్షల పైచీలకు లబ్ధిదారులు ఉన్నారని, వారికి కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ సంస్థకు ఉన్న ఆస్తులన్నీ ప్రభుత్వం టేకోవర్ చేసుకొని బాధితులందరికీ పూర్తి న్యాయం చేయాలని సీపీఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ నెల 15 నాటికి బాధితులకు న్యాయం చేయకపోతే, ప్రతి పైసా చెల్లించేంతవరకూ ఈ నెల చివర్లో భారీ ఆందోళన కార్యక్రమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, విజయ, రమణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులు పిల్లిబ్రదర్స్

యువగళం సభలో నారా లోకేష్

విశాలాంధ్ర-కారంపూడి: పిల్లి బ్రదర్స్ గ్రానైట్, లిక్కర్, గుట్కామాఫియా నడుపుతూ అక్రమార్జన తప్ప నియోజకవర్గం అభివృద్ధి శూన్యమని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. సోమవారం 177వ రోజు యువగళం పాదయాత్ర మాచర్ల నియోజకవర్గం కారంపూడిలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా వీరులదేవాలయ సెంటర్‌లో భారీ బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మాచర్ల పిన్నెల్లి బ్రదర్స్ చేస్తున్న అవినీతి, అక్రమాలు తెలుసుకున్న తరువాత వారి పేరు పిల్లి బ్రదర్స్‌గా మార్చానన్నారు. గ్రానైట్, లిక్కర్ ద్వారా రోజుకు రూ 66 లక్షలు అక్రమంగా సంపాదిస్తున్నారన్నారు. గ్రామానికి 5 లిక్కర్ బెల్టు దుకాణాలు నడుపుతున్నారన్నారు నాలుగేళ్లలో రూ.1000 కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారన్నారు. రాష్ట్రం మొత్తం జె బ్రాండ్ లిక్కర్ ఉంటే, మాచర్ల పి బ్రాండ్స్ ఉన్నాయని పక్క రాష్ట్రం నుంచి లిక్కర్ తెచ్చి మాచర్లలో అమ్ముతున్నారన్నారు. నియోజకవర్గంలో గ్రావెల్ త్రవ్వేస్తు రూ.70 కోట్లు సంపాదించారన్నారు. 50 కోట్లు విలువ చేసే 250 ఎకరాల భూమిని పిల్లి బ్రదర్స్ కబ్జా చేశారన్నారు. పోలీసులను అడ్డు పెట్టుకొని టిడిపి నాయకులను హత్యలు చేస్తున్నారన్నారు. కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. టీడీపీ నాయకులను హత్య చేసిన పిన్నెల్లి బ్రదర్స్‌ను ఎక్కడ ఉన్నా వదిలిపెట్టమని, లాక్కొచ్చి జైలులో వేస్తామన్నారు. మాచర్ల నియోజకవర్గానికి టిడిపి ఇన్‌చార్జ్‌గా నియమిం చిన దగ్గర నుండి పిన్నెల్లి బ్రదర్స్‌కు నిద్రలు కరువయ్యా యన్నారు. పసుపు జెండా చూస్తే వారికి వణుకు పుడు తుందన్నారు. 2024లో రాష్ట్రంలో టిడిపి పార్టీ విజయం సాధిస్తుందని, మాచర్లలో బ్రహ్మారెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. మాచర్ల 100 పడకల సూపర్‌స్పెషా లిటి వైద్యశాలను తీర్చిదిద్దుతా మని అన్నారు. దుర్గి మిర్చి యార్డు ను ఆధునికరీంచి, అమ్మకాలు, కొను గోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికి తాగు నీటిని అందిస్తామన్నారు. తొలుత క్యాంపు శిబిరం నుండి పాదయాత్ర బయలుదేరిన లోకేష్‌కు మహిళలు అడుగడుగునా హారతులు పట్టారు. కారంపూడి తండా వద్ద గిరిజనులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు విని హామి ఇచ్చారు. పట్టణంలో చెక్‌పోస్టు సెంటర్ నందు మైనార్టి మహిళలు స్వాగతం పలికారు. పాదయాత్ర మొదలుకొని సభ వరకు నాలుగు చోట్ల భారీ గజమాలలతో లోకేష్, బ్రహ్మారెడ్డికి కార్యకర్తలు సత్కరించారు. సభ విజయవంతపై లోకేష్ ధన్యవాదాలు తెలిపారు,

జై ఆంధ్ర ఉద్యమ స్ఫూర్తితో అభివృద్ధిని సాధించుకుందాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జై ఆంధ్ర ఉద్యమ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సాధించుకుందామని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ)పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భద్రత లేదని, అలాగే బూతు పురాణాలు.. రాజకీయ ఆరోపణలు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తూ అభివృద్ధి సంపదను దోచుకుపోతున్నారని ఆరోపించారు. అసలు రాష్ట్ర సంపదను దోసుకోమని పాలకులకు చెబుతున్నదే మోడీ సర్కార్ అని దుయ్యబట్టారు. మణిపూర్‌లో సభ్య సమాజం తలదించుకునే ఘోరం జరిగినా..మోడీ పాలనలో స్త్రీలను నగ్నంగా ఊరేగించినా జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల నోటి వెంట మోడీని ఒక్కమాట కూడా అనలేకపోయారంటే వీళ్ళ భయం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించుకుందామని, నర్తనశాల పార్టీలకు భజన చేస్తూ బిడ్డల భవిష్యత్‌కు ద్రోహం చేసుకోవద్దని హితవుపలికారు. అభివృద్ధి లేకుండానే షుమారు రూ.10లక్షల కోట్లు అప్పులు చేశారని, ప్రభుత్వ ఆస్తులను అమ్మేస్తున్నారని, జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు అధికారం అప్పగిస్తే ఆధార్ కార్డు ఉన్న ప్రతి మనిషిని కార్పొరేట్ శక్తులకు బాహాటంగానే ప్రజల జీవితాలను తాకట్టు పెట్టేస్తారని హెచ్చరించారు. విభజన హామీల దగాపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగలిగే దమ్మున్న పాలకులు వలస పార్టీల్లో లేరన్నారు.

దేశాన్ని కాపాడండి

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 9న క్విట్ ఇండియా డే సందర్భంగా విజయవాడలో జరిగే శ్రామిక గర్జనకు కార్మిక సంఘాలు అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో హాజరవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీలు ఇచ్చిందని, కానీ నేడు ఆ హామీలను నెరవేర్చకపోగా కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని అన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని కార్మికులకు రావాల్సిన డీఏలు, ఏరియర్స్ సకాలంలో చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలను కలుపుకొని రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించుతామని హెచ్చరించారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ 9న విజయవాడ నగరంలో శ్రామిక మహాగర్జన సభ జరుగనుందని, ఈ సభకు కార్మికులందరూ పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్ల శ్రీనివాసరావు, గోహార జానీ, ఆళ్ళమూడి హనోకో బాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మిని మ్యానిఫెస్టో భవిష్యత్తుకి గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని, అలానే నియోజకవర్గంలో జరుగుతున్న మహాశక్తి కార్యక్రమంలో నాయకులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) సూచించారు. సోమవారం స్థానిక పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, నియోజకవర్గ పరిశీలకలు సింహాద్రి కనకాచారి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించటం జరిగింది. కనకాచారి మాట్లాడుతూ చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రంలో అభిరుద్ది సాధ్యమని కావున చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే జరిగే మేలు గురించి ప్రజలకు తెలియపరచాలని అన్నారు. ఈ సమావేశంలో దాసరి జ్యోతి,తల్లం శేఖర్, అబ్దుల్ రహీం, దర్శనపు యాకోబు, ధర్మతేజ, చెంబేటి బాబు, మణికుమారి, ప్రభుదాసు, వెంకటసాయి, గంట మౌళిక, ఆంజనేయులు, కరీమ్, బుజ్జి, తదితరలు పాల్గొన్నారు.

తూటికాడను తొలగించండి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లిలో కొండవీటి వాగు మీద తూటి కాడ నిర్మూలన కోసం సోమవారం ఉండవల్లి గుహలు అనంత పద్మనాభ స్వామి గుడి ఎదుట రైతుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తాడికొండ, తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాలలోని రైతులు సుమారు 150 మంది పాల్గొన్నారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కార్యదర్శులు జొన్న శివశంకర్, అజయ్, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, రాజధాని రైతు సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, కార్యదర్శి షేక్ ఎర్ర ఫీరు, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, రాజారాం, పెద్ద చిట్టి వీరాస్వామి ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 19 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా కళ్లం రాజశేఖర్ రెడ్డి, సహాయ కన్వీనర్‌గా కొర్రపోలు ఈశ్వర్ రెడ్డి, 17 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ నిర్ణయాలతో త్వరలో సీఆర్‌డీఏ కమిషనర్‌కు, మంగళగిరి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి రిప్రజెంట్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. తక్షణమే 15 కిలోమీటర్ల మేర ఈ తూటి కాడ ఈ కొండవీడు వాగులో దట్టంగా ఉన్నందువల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వర్షాలు పడితే ఆ తూటి కాడ అడ్డం పడి పొలాలు ముంపుకు గురవుతాయిని తెలిపారు. ముందు జాగ్రత్తగా ఈ తూటికాడలను తొలగించేందుకు అధికారులు ప్రొక్లైన్ ఏర్పాటుచేసి చర్యలు చేపట్టాలని కోరారు.

'అంతర్జాతీయ చేనేత వస్త్ర దినోత్సవ' వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 'అంతర్జాతీయ చేనేత వస్త్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేటలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలోని సమావేశ హాలు నందు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తుల దేవానంద్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రకటించిందని, ఈ రోజున దేశంలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందన్నారు. ఈ ఉద్యమం స్వాతంత్ర్యం కోసం భారతదేశం యొక్క పోరాటానికి దోహదపడిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు ఎం.సీతారామయ్య, లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, ఎన్.నాగిరెడ్డి, టైపిస్టు కె.శ్రీనివాసరావు, జి.రాజేష్, జూనియర్ అసిస్టెంట్ వై.బ్రహ్మయ్య, జి.శ్రీనివాసులు, కె.పూర్ణచంద్రరావు, ఎం.సంజయ్, ఐటీ వింగ్ అధ్యక్షులు మాదాసు కిరణ్, వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు భాగ్యారావు, బాబు దుర్గా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

స్థాయి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగర పాలక సంస్థ స్థాయి సంఘ (స్టాండింగ్ కమిటీ) ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీకి 7 మంది నామినేషన్ వేశారని, వారిలో 24 వార్డ్ కార్పొరేటర్ అడకా పద్మావతి నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారన్నారు. కార్పోరేటర్ల సంఖ్యకు అనుగుణంగా స్టాండింగ్ కమిటిలో 6 మంది ఉండాలని, ప్రస్తుతం విత్ డ్రా తర్వాత 6 మంది నామినేషన్లు ఉన్నాయని, వారే ఏకగ్రీవంగా స్టాండింగ్ కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. స్టాండింగ్ కమిటి సభ్యులుగా శ్యామల వెంకట రమణాదేవి(26 వార్డ్), మల్లిబోయిన శ్రీవల్లి (52 వార్డ్), సంకూరి శ్రీనివాసరావు (13వార్డ్), పాపతోటి అంబేద్కర్ (55వార్డ్), కంద్రగుంట గురవయ్య (21వార్డ్), షేక్ మహమూద్ (4వార్డ్)లు ఆగస్ట్ 6, 2024 వరకు ఒక సంవత్సరం కొనసాగుతారని తెలిపారు.

స్పందనకు 32 ఫిర్యాదులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశమందిరంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి 32 ఫిర్యాదులు అదాయి. ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా భాధ్యతతో పరిష్కరించాలని నగర అదనపు కమిషనర్ పెద్ది రోజా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, డి.రవీంద్ర, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆగస్టు 15న జరుగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖలు అధికారులు సమన్వయంతో పటిష్ట ప్రణాళికతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని శంకరన్ హాలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పోలీస్ గ్రౌండ్స్ లో ఏర్పాట్లు, అతిధులు, ఆహ్వానితులకు, విద్యార్థులకు, ప్రజలకు వేరు వేరుగా సీటింగ్ ఏర్పాటు, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ప్రశంసా పత్రాల అందించటం, ప్రభుత్వ శాఖల స్టాల్స్ ఏర్పాటు సంబంధిత అంశాలకు సంబంధించిన ఏర్పాట్లును బాధ్యతలు అప్పగించిన అధికారులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సజావుగా కొనసాగేలా అధికారులు ముందస్తుగానే సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, జిల్లా పరిషత్ సీఈవో మోహన్ రావు, డిప్యూటీ కలెక్టర్ లలితా, అధికారులు పాల్గొన్నారు.

చేనేత దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

సోమవారం 9వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కలక్టరేట్ నుండి నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారితో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో వ్యవసాయ రంగం తరువాత అత్యంత ఎక్కువ కుటీర పరిశ్రమగా వెలుగుతున్నది చేనేత పరిశ్రమ అని, ఈ పరిశ్రమకు సంబంధించి అనేక ఒడిదుడుకులు ఉన్న నేపథ్యంలో సమస్యలను చేనేత యొక్క ఆవశ్యకతను, ఈ రంగాన్ని అభివృద్ధి చేయడానికి చేనేత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. నేతన్నలందరికీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు డిమాండ్ చేశారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఆశా కార్మికులు ఎదుర్కొంటున్నటు వంటి దీర్ఘకాలిక అనేక సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో అనేక డిమాండ్స్‌తో కూడినటువంటి వినతిపత్రాన్ని ఆర్డీఓ చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావులు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య సంరక్షణలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషిస్తూ, అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం వారిపై చిన్నచూపు చూస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులు తమ వైఖరిని మార్చుకోవాలని తక్షణమే ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పును అమలు పరచాలని, రిటైర్‌మెంట్ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆశాలను రాష్ట్రవ్యాప్తంగా చైతన్యపరిచి పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ గుంటూరు జిల్లా నాయకులు విజయ, మంగ, శ్రీలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో మంచినీటి పైప్ లైన్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా సహకారంతో ఆ డివిజన్ కార్పొరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్‌తో కలిసి తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా మంచినీటి పైప్ లైన్‌కు సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ సుమారు రూ.20 లక్షల వ్యయంతో మంచినీటి పైప్ లైన్ పనులు ప్రారంబించామన్నారు. 2014లో అధికారంలో ఉన్న టీడీపీ పార్టీ ఈ ప్రాంత ప్రజలకు ఏమీ చేయలేదని, కానీ 2019లో అధికారంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కనీవిని ఎరుగని రీతిలో తూర్పు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో 15వార్డు కన్వీనర్ అంజిరెడ్డి, చంద్రారెడ్డి, రమణారెడ్డి, పలువురు వైసీపీ నాయకులు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

గద్దర్ అన్నా.. మళ్ళీ పుట్టవే!

విశాలాంధ్ర-తెనాలి : గద్దర్ అన్నా.. నీ పాటకు శ్రుతి వుంది, పల్లవి వుంది.. రాగం వుంది.. నీ రూపాన్ని కళ్ళల్లో దాచుకున్న ఎన్నో కనుపాపలు ఉన్నాయి. నువ్వు ఏడకి పోతావ్ అన్నా! నువ్వు లేవంటే నీ స్వరాన్ని జనం పాటగా ఎవరు వుంచగలరు అన్నా? అందుకే మళ్ళీ పుట్టవే అన్నా.. నీ కాలమొక్కుతా బాంచెన్ అన్నారు సినీ దర్శకుడు, మా ఏపి వ్యవస్థాపకుడు దిలీప్ రాజా. స్థానిక మా ఏపి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రనజా గాయకుడు గద్దర్ సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. ఇంజనీరింగ్ పట్టభద్రుడైన గద్దర్ తన జీవితాన్ని పేదోడి స్వరంగా మార్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. గద్దర్ కనుమూసే వరకు ఆయన పేదోళ్ల కోసం పోరాడి ప్రజాస్వామ్య స్వాతంత్ర సంగ్రామం చేసిన వీరుడని దిలీప్‌రాజా కొనియాడారు. గద్దర్ మరణం అనంతరం అయినా ఆయన కుటుంబాన్ని గౌరవించాల్సిన నైతిక బాధ్యత కేంద్రప్రభుత్వానికి వుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశానికి సినీనటుడు వేమూరి విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ నటుడు అమీర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ

విశాలాంధ్ర-మంగళగిరి : వ్యవసాయ కార్మిక సంఘం 22వ మహాసభ దుగ్గిరాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా యార్లగడ్డ శివయ్య, కార్యదర్శిగా నూతక్కి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా బందారు రాజారావు, ఉపాధ్యక్షుడిగా పంతగాని మరియదాసు, ట్రెజరర్‌గా కూరపాటి శింగయ్య ఎన్నుకున్నారు. కౌన్సిల్ సభ్యులుగా పొదిలి మరియదాసు, బుర్ల శ్రీనివాసరావు, గుమ్మా గంగాదేవి, శ్రీనులను ఎన్నుకున్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 256 / 2021

Between :
UCO BANK, Main Branch,9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P.-522002.Rep. by its Assistant General Manager. ...Applicant
And
M/s.Classic Constructions, Rep. by its Proprietor-Shaik Baji, S/o.Mastan Vali.& Others. ...Defendants
To:
D-1:M/s.Classic Constructions, Rep. by its Proprietor-Shaik Baji, S/o. Mastan Vali,R/o. Dr.No.82-12-1056/A, Srinivasa Rao Pet, Ward No.16, Guntur -522 004.
D-2:Shaik Baji, S/o. Mastan Vali, R/o. Dr.No.25-17-62, 8th Line, Ward No.16, Near Sujatha Convent, Srinivasa Raopet, Guntur- 522 004.
D-3:Shaik Khasimbi, W/o. Mastan Vali,R/o. Dr. No.25-17-62, 8th Line, Ward No.16, Near Sujatha Convent, Srinivasa Raopet, Guntur-522 004.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **11-08-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 568 / 2023

Between :
UNION BANK OF INDIA, Pattabhipuram Branch, Rep. by its Chief Manager, Pattabhi Puram, Guntur. ...Applicant
And
Tadepalli Satish Babu, S/o.Hanumantha Rao & Another. ...Defendants
To:
D-1:Tadepalli Satish Babu, S/o.Hanumantha Rao.
D-2:Tadepalli Naga Venkata Radhika, W/o. T.Satish Babu, Both are R/o.Sri SaiChaitanya School, Sai Chaitanya Road, Santosh Nagar, NGO Colony extension, Guntur.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **16-08-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 635 / 2023

Between :
UNION BANK OF INDIA,Pattabhipuram Branch, Rep. by its Chief Manager, Pattabhi Puram, Guntur. ...Applicant
And
Shaik Ameervali, S/o.Mastanvali.& Another ...Defendants
To:
D-1:Shaik Ameervali, S/o. Mastanvali.
D-2: Shaik Mastanbi, W/o. Shaik Ameervali. Both are R/o. Flat No. 201, Sri Sarada towers, 5th lane, Sitarama Nagar, Guntur.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **23-08-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

KALLAM TEXTILES LIMITED
(Formerly Known as "Kallam Spinning Mills Limited")
CIN-L18100AP1992PLC013860
Chowdavaram, GUNTUR - 522 019. A.P., INDIA
Ph: 0863 - 2344016, Fax: 0863-2344000, E-mail: corp@ksml.in
GSTIN: 37AAACK9363M1ZY

Dear Shareholder(s),

Subject: Transfer of Dividend and respective equity shares of the company in case of Unclaimed Dividend in previous 7 (seven) consecutive years to Investor Education and Protection Fund (IEPF).

As our long term valued Shareholder, we would like to inform you that in terms of the provisions of Section 124(5) and other applicable provisions of the Companies Act, 2013 ("the Act") and the Rules framed there under [including any amendment(s) / modification(s) / re-enactment(s) thereof], all Unpaid / Unclaimed Dividend for a period of 7 (seven) consecutive years, are required to be transferred by the Company to the Investor Education and Protection Fund (IEPF) established by the Central Government. Further, Section 124(6) of the Act, read with Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 ("the said Rules") require that all Shares in respect of which Dividend has not been paid or claimed for 7 (seven) consecutive years or more, shall also be transferred by the Company to IEPF. Full details of such Unclaimed Dividends are updated by the Company on the website of Ministry of Corporate Affairs (MCA) and on the website of the Company at www.ksml.in. Accordingly, the Company is required to transfer to IEPF authority, of all the Equity Shares along with dividend against which the Dividend for the Financial Year 2015-16 has remained Unclaimed / Unpaid for seven years. Hence the company has to transfer the above said dividend and respective shares upon completion of 7 (seven) years since declaration of dividend in the F.y 2015-16 i.e., by **Thursday, 2nd November, 2023** to IEPF. Our records indicate that Dividend against Equity Shares held in your name has remained Unpaid/Unclaimed.

You are therefore requested, to claim the Unpaid / Unclaimed Dividend due to you by making an application as per attached enclosure immediately to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents, on or before due date, preferably by **Tuesday, 31st October, 2023.** You are requested to note that if the Dividend amounts are not claimed by **Thursday, 2nd November, 2023,**, or such other date, as may be applicable under the law, the Company will be compelled to transfer the Dividend along with respective Equity Shares (whether held in physical or electronic form) to IEPF, without any further notice, by following the due process according to the said Rules, which is provided in the said rules, which is under:-

(1) If you hold Equity Shares in physical form: Duplicate Share Certificate(s) will be issued and Equity Shares will be transferred to IEPF. The Original Share Certificate(s) which is registered in your name and is / are held by you will stand cancelled and be deemed non-negotiable.

(2) If you hold Equity Shares in electronic form: Your Demat Account will be debited for the Equity Shares liable to be transferred to IEPF.

However, after the transfer of Equity Shares to IEPF, you may claim from IEPF authority, both Unclaimed Dividend amount(s) and the Equity Shares, by making an online application in the prescribed e-Form IEPF-5 and by sending physical copy of the same duly signed (as per registered specimen signature) along with requisite documents enumerated in the said e-Form IEPF-5 to the Nodal Officer of the Company at its Registered Office for verification of the claim or to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents of the Company, for verification of your claim.We shall send a verification report to IEPF for refund of Unclaimed Dividend amount(s) and transfer of the Equity Shares back to the credit of the concerned Shareholder. The said Rules and the Application Form (e-Form IEPF-5), as prescribed by the MCA for claiming back the Equity Shares / Unpaid Dividend(s) are available on the website of MCA at www.iepf.gov.in. Please note that no claim shall lie against the Company in respect of Unclaimed Dividend(s) and Equity Shares transferred to IEPF in terms of the said Rules. You are requested to take immediate necessary action, in order to avoid getting your Equity Shares compulsorily transferred to IEPF.

Date : 07-08-2023
Place: Guntur

For Kallam Textiles Limited,
Sd/- Golagani Ramesh Kumar
(Company Secretary & Compliance Officer)

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

యువగళం పాదయాత్రకు వెళ్ళిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కారంపూడిలో నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు సాగర్ నుంచి టీడీపీ నేతలు భారీగా తరలివెళ్లారు. ఆ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో విజయపురిసౌత్ నుంచి టీడీపీ నేతలు సోమవారం ప్రత్యేక వాహనాల్లో కారంపూడికి తరలివెళ్లారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని నాగార్జునసాగర్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో యువగళం పాదయాత్రకు బయలుదేరగా సాగర్ నూతన వంతెన వద్ద మాచర్ల మండల టీడీపీ సీనియర్ నాయకుడు గుండాల శ్రీను ఆధ్వర్యంలో వారికి ఘనంగా స్వాగతం పలికి ర్యాలీగా యువగళం పాదయాత్రకు తరలివెళ్లారు. కార్యక్రమంలో బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, నూకరాజు, శ్రీనివాసరావు, పవన్ కుమార్, కోటయ్య, జగదీష్, గొట్టిముక్కల బాబు, శ్రీరామూర్తి, కట్టా రాజు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, మైలపల్లి అప్పలరాజు, నరసింహులు, సిహెచ్ అప్పలరాజు, రాంచంద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వాక్సినేషన్

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలోని అంగన్‌వాడీ కేంద్రం-6లో సోమవారం ఏఎన్ఎం విజయలక్ష్మీ ఆధ్వర్యంలో మిషన్ ఇంద్రధనుష్ ఇంటెన్సిఫైడ్‌లో భాగంగా వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈ నెల 13వ తేదీ వరకు జరుగుతుందని, డ్రాప్ అవుట్, లెఫ్ట్ అవుట్ తల్లులకు, పిల్లలకు వాక్సినేషన్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం ముఖ్యఉద్దేశమని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నట్లు గుర్తించామని వారందరికీ పూర్తిగా వాక్సిన్ అందిస్తామని, అడిగోప్పల్లో సాగర్ కాల్వ, లెదర్ పార్క్ వద్ద ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలు టీకాలు వేయించుకోని వారిని గుర్తించి టీకాలు వేస్తామని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని పిల్లలు, తల్లులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఓ.మార్తమ్మ, అంగన్‌వాడీ టీచర్ బి.రామసీతమ్మ, ఆశా వర్కర్లు టి.అనురాధ, వి.అంకమ్మ, డి.లక్ష్మీ కుమారి, జె.నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి త్రిపుల్ ఐటీ సీటు

విశాలాంధ్ర-యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థి త్రిపుల్ ఐటీలో సీటు సాధించిన వైనమిది. ఆకాష్ బెహారాకు బీసీ కోటాలో రెండవసారి నిర్వహించిన కౌన్సిలింగ్‌లో నూజివీడు త్రిపుల్ ఐటీ కాలేజ్‌లో సీటు లభ్యమైంది. కాగా ఆకాష్ పది పరీక్షలలో 584 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. తల్లిదండ్రులు తిమ్మాపురం గ్రామంలోని ఒక స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్నారు.

తల్లిపాల వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి యాదవుల బజారులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం-6లో సోమవారం తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సైదులు మాట్లాడుతూ తల్లి పాలు ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ బి.రామసీతమ్మ, ఆశాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.
07 +చీ్రాం - 32 : వి

అరుణాచలానికి ఆర్టీసీ ప్రత్యేక బస్ సర్వీసులు

విశాలాంధ్ర-మాచర్ల: ప్రతి పౌర్ణమికి అరుణాచలం లోని అరుణాచలేశ్వరుని దర్శనార్థం మాచర్ల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేయనున్నట్టు డిపో మేనేజర్ ఆర్ పిచ్చయ్య తెలిపారు. సోమవారం డిఎం పిచ్చయ్య మాట్లాడుతూ అరుణాచలేశ్వరుని గిరి ప్రదక్షణకు భక్తులను చేరవేర్చేందుకు గత సంవత్సరపు ఆర్టీసీ చార్జీలపై రాయితీ కల్పించి, ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రయాణం నాలుగు రోజులపాటు జరుగుతుందని, ఒక్కొక్కరికి టిక్కెట్టు ధర తిరుగు ప్రయాణంతో రూ.2750 లు కేటాయించటం జరిగిందన్నారు. బస్సు ఈనెల 29న రాత్రి 7 గంటలకు మాచర్ల నుండి బయలుదేరి, 30న శ్రీ కాళహస్తి, కాణిపాకం, శ్రీపురం, 31న అరుణాచలేశ్వరుని దర్శనము చేసుకొని సాయంత్రం తిరుగు ప్రయాణమై సెప్టెంబర్ ఉదయం 7 గంటలకు మాచర్ల చేరనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మాచర్ల డిపో పరిధిలోని పలు గ్రామాల భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకై 9959225432, 7382801048 సెల్ నెంబర్లను అందుబాటులో ఉంచినట్టు ఆయన పేర్కొన్నారు. అనంతరం అరుణాచలం ప్రత్యేక దర్శనం గోడ ప్రతులను ఆవిష్కరించారు.

ప్రజా సంక్షేమమే వైసీపీకి బలం

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని పట్లవీడు గ్రామంలో గడపగడపకి కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.20 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ భవ వైద్య భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు కోటి రూపాయల వ్యయంతో పంచాయితీలో సీసీ రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని, బడుగు బల హీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

యడ్లపాడులో గడపగడపకు

విశాలాంధ్ర-యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడులో సోమవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని కార్యక్రమంలో పాల్గొని మసీదు బజారు, తదితర వీధులలో పర్యటించారు. పలువురిని సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్, స్థానిక నాయకులు రాచమంటి చింతారావు, కర్నాటి సుబ్బారావు, కురంగి నాగమల్లేశ్వరరావు, పిడతల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధ నౌక 'గద్దర్'

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజా యుద్ధ నౌక, ప్రజా గాయకుడు, విప్లవ సాహితీవేత్త గద్దర్ అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు. సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయములో పలు విద్యార్థి సంఘాలు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన గద్దర్ సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ చిరస్మరణీయ నిస్వార్థ వ్యక్తి గద్దర్ అని, నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సమాజ శ్రేయస్సుకై సాటివారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆచార్య నాగార్జున దూర విద్యాలయ కేంద్ర సంచాలకులు ఆచార్య బి.నాగరాజు, విశ్వవిద్యాలయ కళాశాలల ప్రాచార్యులు, వివిధ విభాగాల ఆచార్యులు విద్యార్థినీ విద్యార్థులు, పలు విద్యార్థి సంఘాల నాయకులు కోటి యాదవ్, రాజ్ కుమార్, హర్ష, అభిషేక్, రవి కుమార్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్పందనకు 8 అర్జీలు

విశాలాంధ్ర-పొన్నూరు: తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 8 అర్జీలు అందినట్లు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ తెలిపారు. అన్ని అర్జీలు రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా పేర్కొన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు సూచించినట్లు తెలిపారు.

పేదల అభ్యున్నతికి పోరాడిన యోధుడు 'వయ్యకంటి శివప్రసాద్'

వర్ధంతి సభలో మారుతి

విశాలాంధ్ర-వినుకొండ: సీపీఐ సీనియర్ నేత వయ్యకంటి శివప్రసాద్ 20 వర్ధంతి సభ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాస్ అధ్యక్షతన పట్టణంలోని శివయ్య భవన్లో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ సీపీఐ వినుకొండ ఏరియా సీనియర్ నాయకులు పేద దళిత మైనారిటీ బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరుబాట సల్పిన యోధుడు కామ్రేడ్ వయ్యకంటి శివప్రసాద్ అని కొనియాడారు. ఉన్నత కుటుంబంలో జన్మించిన ఆయన వామపక్ష భావజాలం వైపు ఆకర్షితులై సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారన్నారు. దేశ సంపద పేదలు అట్టడుగు వర్గాల ప్రజలు అర్హులైన అందరికీ సమానంగా అందాలని కుల మత వర్గ విచక్షణ లేకుండా ఉన్నత వర్గాలనే తేడా లేకుండా సమాజంలోని ప్రజలందరూ సమానంగా జీవించాలని ఎర్రజెండా నీడలో పోరుబాట చేశారన్నారు. వినుకొండ ప్రాంతంలో అనేకమంది పేద రైతులకు భూపోరాటాల ద్వారా భూములు పంచిన చరిత్ర ఆయనదన్నారు. అనేక వేల మందికి ఇళ్ల స్థలాలు, కాలనీలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయుటలో కీలక పాత్ర పోషించారన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మతోన్మాద పోకడలతో ఆయా రాష్ట్రాలలోని ప్రజలకు కులాలకు మతాలకు మధ్య చిచ్చుపెట్టి ప్రజలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించి మెజారిటీ హిందువుల మద్దతుతో ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నో దశాబ్దాలుగా దేశంలోని అనేక ప్రభుత్వాలు ప్రజలు కట్టిన పన్నులతో నిర్మించుకున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలు నేడు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ కారు చౌకగా కుబేరులకు అమ్మచూపుతున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని నిరుద్యోగ యువత కోటానుకోట్లుగా పెరిగిపోతున్నారని తాను అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ మాటలు నీటి మూటలయ్యాయని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోగా రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టి వేశారన్నారు. హర్యానా మణిపూర్ లాంటి రాష్ట్రాల్లో మైనారిటీ ప్రజలపై మారణకాండ జరుగుతుంటే నోరెత్తి మాట్లాడడానికి కూడా ప్రధానికి మాటలు రావడంలేదని విమర్శించారు. దేశ ప్రజలు మతసామరస్యానికి పాటుపడుతూ ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో సీపీఐ మాజీ పట్టణ కార్యదర్శి పటాన్ లాల్ ఖాన్, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు, ఈపూరు మండల కార్యదర్శి ఊట్ల రామారావు, బొల్లపల్లి మండల కార్యదర్శి పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, చౌదయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు శశి కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు అఖిలు, కేశవ, భాస్కరు, చందు, రాజు, సోడాల సాంబయ్య, తిరుమల దుర్గమ్మ, సంజీవమ్మ, పగిడమ్మ తిరుమల యోగమ్మ, గాదం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ వ్యాధిపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-శావల్యాపురం : ఫ్లోరోసిస్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన ఆరోగ్య నియమాలను పాటించడం ద్వారా త్వరితగతిన ఫ్లోరోసిస్‌ని పారదోలవచ్చని ఉమ్మడి గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ గిరిధర్ అన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఫ్లోరోసిస్ వ్యాధి లక్షణాలను గుర్తించే విధానంపై సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. డాక్టర్ గిరిధర్ మాట్లాడుతూ శావల్యాపురం మండలంలో 24 గ్రామాలలో ఫ్లోరోసిస్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు గ్రామాలలో ఫ్లోరోసిస్ అనుమానాస్పద వ్యక్తులకు గుర్తించి వారికి మూత్ర పరీక్షలు నిర్వహించి 1.5 పీపీఎంకి మించితే విటమిన్ మాత్రలిచ్చి, ఆహార నియమాలు వివరించాలన్నారు. జంక్ ఫుడ్ తినడం, బోరునీళ్ళు తాగడం ద్వారా ఫ్లోరోసిస్ వ్యాప్తి చెందుతుందన్నారు. కాల్షియం, విటమిన్-సి వంటి జీవరక్షలున్న ఆహారం తినడం ద్వారా ఫ్లోరోసిస్‌ని నివారించవచ్చన్నారు. వైద్యాధికారులు వెంకట బాస్కర్, రాధాకృష్ణన్, సీహెచ్ఓ వెంకటయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు ఏడుకొండలు, ఉమాదేవి, సాయిగీత, ఫైనాన్స్ కన్సల్టెంట్ నారాయణ పాల్గొన్నారు.

ఓటర్ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామాలలో ఓటర్ల సర్వేను నిబంధనలు ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని తహశీల్దార్ షేక్ జాన్ సైదులు అన్నారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బీఎల్‌ఓలు స్వయంగా ఇంటింటికి తిరుగుతూ కుటుంబంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, అందరికీ ఓట్లు ఉన్నాయా, లేదా కుటుంబములో ఎవరైనా వేరేచోట, వేరే ఊర్లో ఉన్నారా అన్న వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవాలన్నారు. ఓటర్ జాబితా ప్రకారం ఇంటి నెంబర్‌తో సహా కరెక్టుగా ఉన్నదా, లేదా అన్నది కూడా వారు పరిశీలిచాలని, కుటుంబంలో ఓటరు చనిపోతే చనిపోయిన ఓటరును జాబితా నుంచి తొలగించాలని తెలిపారు. ప్రతిరోజు బీఎల్‌ఓలు 40 కుటుంబాలను టార్గెట్‌గా సర్వే చేయాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి అవకతవకలకు తావు ఇవ్వరాదని, నియమ నిబంధన ప్రకారం తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ నెల 9వ తేది నుంచి 20వ తేది వరకు నిర్వహించే నాభూమి-నాదేశం, నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్డీ సుగుణ పాల్గొన్నారు.

వీరారెడ్డి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక బొడ్రాయిసెంటర్‌లో గల సొసైటీ కార్యాలయంలో నూతన అధ్యక్షుడిగా మేడికొండ వీరారెడ్డి సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పదవీబాధ్యతలు స్వీకరించిన రొంపిచర్ల సొసైటీ నూతన అధ్యక్షుడు మేడికొండ వీరారెడ్డి మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు సబ్సిడీపై విత్తనములు, ఎరువులు, పంటరుణాలు అందిస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.
సొసైటీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వీరారెడ్డిని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, వైసీపీ మండల నాయకులు అన్నెం పున్నారెడ్డి, చపారపు సంజీవరెడ్డి, పల్లెల మల్లికార్జునరెడ్డి(బాబు), మేడికొండ శ్రీనివాసరెడ్డి, పడాల రమణారెడ్డి, పల్లెల హనిమిరెడ్డి, సొసైటీ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని కుమ్మరి బజార్ 1 పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ అనురాధ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణీలకు, బాలింతలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా కౌన్సిలర్ దస్తగిరి షకీలా షకీల మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని గత ప్రభుత్వాల కంటే ఎన్నో రెట్లు మెరుగ్గా అందిస్తున్నారన్నారు. గర్భిణీలు, బాలింతలు ఈ పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటే వచ్చే భావితరాలకు అనగా పుట్టబోయే బిడ్డలకు మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చొరవతో మరియు బొల్లా బ్రహ్మనాయుడు ఆశీస్సులతో ప్రతి బాలింత గర్భిణీ గర్భిణీలకు పౌష్టికాహారం అందజేస్తారని తెలిపారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ మరియ కుమారి, ఏ.ఎన్.ఎం వెంకట నరసమ్మ మహిళా పోలీస్ స్వాతి అంగన్వాడీ కార్యకర్తలు ఏ రత్నకుమారి ఉమామహేశ్వరి వార్డ్ ఇంచార్జ్ మోతాదు రఫీ, చెక్ పోస్ట్ బాషా, ఏ. లోక్ నాథ్, మరియు హెల్పర్స్ పాల్గొన్నారు.

మగ్గాల షెడ్లు ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మంగళగిరి రాజీవ్ గృహకల్ప వద్ద ఏర్పాటుచేసిన చేనేత మగ్గం షెడ్లను సోమవారం చేనేత జౌళి శాఖ మంత్రి సునీత, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి ప్రారంభించారు. సుమారుగా ఆరు షెడ్లలో 146 మగ్గంలను చేనేత కార్మికులకు అందుబాటులోకి తీసుకువచ్చి వారికి అందజేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శిగా, చేనేత సంఘ నాయకుడిగా, విశాలాంధ్ర విలేఖరిగా పనిచేసినటువంటి చిమ్మన నాగభూషణం పేరుమీద మగ్గం షెడ్డును ఏర్పాటు చేయడం జరిగింది.

తనపై లోకేష్ పోటీ చేసి గెలవాలి: బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ: తనపై జీవి కాదు. నారా లోకేష్ పోటీ చేసి గెలవాలని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు సవాల్ విసిరారు. సోమవారం సాయంత్రం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల వినుకొండ బహిరంగ సభలో నారా లోకేష్ హద్దులు దాటి మాట్లాడారని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అన్నారు. తాను మూలు పూరి ఆగ్రో టెక్ ద్వారా 175 ఎకరాల భూమిని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు లో తాకట్టు పెట్టి 53 కోట్లు రుణం తీసుకున్నట్లు. సభలో మాట్లాడారని ఇది పూర్తి అబద్ధం అని తనకు ఇండియాలోనే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో అకౌంట్ లేనట్లు ధ్రువీకరణ లెటర్ కూడా ఇచ్చిందని ఎమ్మెల్యే లెటరు విలేకరులకు చూపెట్టారు. అలాగే నారా లోకేష్ మంత్రిగా ఉన్న సమయంలో వినకొండకు రెండువేల నాలుగు వందల కోట్లు నిధులు ఇచ్చినట్లు మాట్లాడాలని ఆ నిధులతో ఏ అభివృద్ధి చేశారో జీవి అంజనేయులు చెప్పాలని సవాల్ విసిరారు.
తాను వినుకొండలో ప్రభుత్వ భూములు ఆక్రమించానని నారా లోకేష్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాగా జీవి ఆంజనేయులు. స్థానిక నర్సాపేట రోడ్ లోని 190 బై 75 నెంబర్లో నవభారత్ ఫెర్టిలైజర్స్ గోనుగుంట్ల హరీష్ పేరుతో 33 ఎకరాల భూమి కొనుగోలు చేశారని అనంతరం అక్కడ ఉన్న పంట కాలువ ను పూడ్చి వేసి గెస్ట్ హౌస్ నిర్మించారని దీనిపై తాను విచారణ చేపట్టనున్నట్లు తెలియడంతో జీవి ఆంజనేయులు హడావుడిగా తన గెస్ట్ హౌస్ పడగొడుతున్నారంటూ ముందస్తుగా కోర్టులో స్టే తెచ్చుకోవడం జరిగిందని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అన్నారు. అక్కడ అక్రమ నిర్మాణం చేపట్టకపోతే జీవికి అంత భయం ఎందుకని ఎమ్మెల్యే బొల్లా ప్రశ్నించారు.

సమస్యల పరిష్కారంలో మానవత్వంతో వ్యవహరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా, మండల అధికారులు మానవత్వం చూపాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. నరసరావుపేట కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాల్ నందు సోమవారం జగనన్నకు చెబుదాం (స్పందన) ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించారు. పెద్ద ఎత్తున జిల్లా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటూ జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా ట్రైనీ కలెక్టర్, జిల్లా అధికారి లకు వినతి పత్రాలను అందజేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 196 మంది వరకు ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను అందించారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం

ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన ఆహార ఉత్పత్తులను తినడం వల్ల ప్రజలు విద్యార్థులు ఆరోగ్యంగా ఆహ్లాదకరంగా ఉంటారని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం విధానంలో పండించినటువంటి కూరగాయలు, ఆహార ఉత్పత్తులు ప్రదర్శన కార్యక్రమం పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. సేంద్రియ పద్ధతిలోని ఉత్పత్తులను తినడం వలన ఆరోగ్యంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.

టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ తెలుగు మహిళలు అన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆదేశాల మేరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి ఆధ్వర్యంలో 23వ డివిజన్లో ఇంటిఇంటికి తిరిగి మహాశక్తి కార్యక్రమం నిర్వహించటం జరిగింది.
ముందుగా గూండారావుపేట చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటిఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకి గ్యారంటీలో ప్రకటించిన మహాశక్తి లోని పథకాలను మహిళలకు వివరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లామ్ వర్ధనరావు, నేపాక పద్మ, గంట మౌలిక, విజయలక్ష్మి, ప్రమీల, శోభారాణి, బుజ్జి, కరీమున్నీసా, యాకోబు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నారా లోకేష్ స్ఫూర్తితో బండ్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటిఎంసీ పరిధిలోని తాడేపల్లి స్థానిక టీడీపీ కార్యాలయం ఎదుట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఈగల సత్యారావు సహకారంతో పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో 7 టీపీస్ బళ్ళు, 10 తోపుడు బళ్లు, 3 రిక్షా బళ్ళు, 2 వెల్డింగ్ మిషన్స్ పంపిణీ చేశారు. టీడీపీ నియోజకవర్గ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య, నియోజవర్గ పరిశీలికలు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ధారదాసు దాసు, సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, అద్దంకి మురళి, ఉయ్యాల కోటేశ్వరరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్, ఇగల సత్యారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగోర మహాలక్ష్మి మాజీ కౌన్సిలర్లు కాటా బత్తుల నిర్మల, నీలిమ దేవి చిన్నబోతుల సుబ్బారావు, గుంటూరు పార్లమెంట్ తెలుగు మహిళా కార్యదర్శి కోసరాజు శైలజ, మంగళగిరి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, మంగళగిరి నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షులు కేటివి ప్రసాద్, మంగళగిరి నియోజకవర్గ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నేం కుసుమ, పార్లమెంట్ స్థాయి మంగళగిరి నియోజకవర్గ స్థాయి, పట్టణ స్థాయి, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్దర్‌కు మృతికి ప్రజానాట్యమండలి సంతాపం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ అకాల మరణం ఉద్యమ ప్రపంచానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు వెలుపోలు సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. జనం కోసం గజ్జ కట్టి గొంతునే ఊపిరిగా చేసుకున్న గద్దర్ ఎన్నో ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చారని కొనియాడారు.

ఘనంగా చేనేత జాతీయ చేనేత దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : సంక్షోభంలో కూరుకుపోతున్న చేనేత పరిశ్రమను రక్షించుకునేందుకు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని చేనేత కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో మంగళగిరి చేనేత రాష్ట్ర కార్యాలయం వద్ద చేనేత జెండాను ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ జండాను గుంటూరు జిల్లా అధ్యక్షుడు గజవల్లి వెంకట కృష్ణారావు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తూరి మోహనరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం జరిగిన సభలో సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బత్తుల గిరి, దొడ్డి ఈశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో కూడా చేనేతపై పన్ను వేయలేదని, కానీ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేనేతపై జీఎస్టి పేరుతో పన్ను వేయటం అనేది చూస్తుంటే చేనేతను అనచివేయుటకు పరోక్షంగా ప్రయత్నిస్తున్నట్టు అర్థమవుతుందని అన్నారు. అసలే చేనేత పరిశ్రమ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ ఆకలి చావులు ఆత్మహత్యలు చేసుకుంటూ నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతుంటే చేనేత పరిశ్రమలను కార్మికులను కాపాడకుండా మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నటువంటి ఈ బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి జీఎస్టీని పూర్తిగా తొలగించాలన్నారు. కేంద్ర బడ్జెట్లో రూ.10వేల కోట్లు, రాష్ట్ర బడ్జెట్లో రూ.2500 కోట్లు కేటాయించాలన్నారు. 11 రకాల రిజర్వేషన్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, నేషనల్ హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధించాలన్నారు. సహకార సంఘాలకు ఇవ్వవలసిన పావలా వడ్డీ, త్రిఫండ్ సబ్సిడీ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని, సహకార సంఘాలను ఆదుకోవాలన్నారు. అలాగే ఈ నెల 17 నుంచి జరుగుతున్న బస్సు యాత్రలో భాగంగా 26వ తారీఖున మంగళగిరిలో చేనేత రౌండ్ టేబుల్ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మిక సంఘం జిల్లా సహకార కార్యదర్శి తుంగభల స్వామి, మునగాల రామారావు, వెనిగళ్ళ సాంబశివరావు, ఇమ్మడి శ్రీనివాసరావు, నందం సుబ్రహ్మణ్యం, తుమ్మ ఆంజనేయులు, వంగా ఉమామహేశ్వరరావు, గంజి పట్టాభి, వెనిగళ్ళ హనుమంతరావు, రమణ, బండి నాగేంద్రరావు, యార్లగడ్డ శివ, గోపి, ఆళ్లమూడి హానోకో బాబు, నవ్యశ్రీ, గోహర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: భారతదేశ సంస్కృతి సంప్రదాయాలలో చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నరసరావుపేట పట్టణంలో పల్నాడు జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత వస్త్రధారణ ధరించి కలెక్టర్ శివశంకర్ లోతేటి, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ చేనేత కార్మికులతో కలిసి నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో చేనేత రంగానికి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ వివరించారు. స్వాతంత్ర్యానికి పూర్వం స్వదేశీ వస్త్రాలను, చేనేతలను ప్రోత్సహించేందుకు స్వాతంత్ర సమర యోధులు తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయకమన్నారు. జిల్లా వ్యాప్తంగా చేనేత రంగంలో కొనసాగుతున్న చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు జిల్లా కలెక్టర్ సమావేశంలో వివరించారు. అనంతరం చేనేతరంగా అభివృద్ధికి కృషి చేస్తున్న పెద్దలను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్ప శ్రీ జిల్లా రెవెన్యూ అధికారి వినాయకంలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వనజ, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గురజాలలో యువగళం..

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలంలోకి సోమవారం సాయంత్రం ప్రవేశించింది. ఇందుకు సంబంధించి గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. కార్యకర్తల్లో హుషారు పెంచేందుకు సర్వమత ప్రార్థనలు 101 మందితో కేరళ పంచ వాయిద్యాలు, 1000 మంది పల్నాటి ఆడపడుచులచే బోనాలు, అరకు గిరిజన కొమ్ము కోయల మహిళలచే సాంస్కృతిక నృత్య ప్రదర్శన, ఏనుగు సవారీలు, ఒంటెల అశ్రుదళాలతో, తీన్మార్ తప్పెట్లు, అబ్బురపరిచే లేసర్ షోల నడుమ సాదర స్వాగతం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయటం జరిగింది. ఉదయం 8 గంటలకు జులకల్లులో ప్రారంభమై సాయంత్రానికి జానపాడు మీదుగ పిడుగురాళ్లలోని జనపదురోడ్డులో భారీ బహిరంగ సభ జరుగును.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-యడ్లపాడు: దింతెనపాడు గ్రామానికి చెందిన తుమ్మలగుంట దేవ సహాయం కుమార్తె వివాహం సందర్భంగా మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు చెందిన ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా 10వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. యడ్లపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరపు చౌదరి, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అత్తోట శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ తుమ్మలగుంట చంద్రకళ రాజు, కుదారి యోహాను, తుమ్మలగుంట జస్సి బాబు, తుమ్మలగుంట నోబులు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ఐక్యశాంతి ర్యాలీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రంలో మణిపూర్‌లో క్రైస్తవులపై జరిగిన దాడులను నిరసిస్తూ అన్ని చర్చీల ఆధ్వర్యంలో సోమవారం రాజుల దేవాలయం నుంచి ఐక్యశాంతి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవ భక్తులు మహిళలు యువత ర్యాలీగా బయలుదేరి క్రైస్తవులపై జరిగిన అత్యాచారాలు అరాచకాలు ఖండించాలంటూ నినాదాలు చేస్తూ శాంతియుతరాల నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చి ఫాదర్ కట్టా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘటనపై ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. మణిపూర్ ఆదివాసీలకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ వద్ద నుంచి పెదకూరపాడు జండా చెట్టు, కచేరి సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ క్షమారానికి అందించారు. పాస్టర్ రాజేంద్రకుమార్, నరేష్ కుమార్, కె.కృష్ణ, వివిధ సంఘాల ఫాదర్లు పాస్టర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి బాబురావు, గోగులపాటి శ్రీను, కంచర్ల సుధాకర్, మండపాల బాబు, లగడపాడు సర్పంచి ఏమరపు నాగేశ్వరరావు, నాగయ్య, గోగులపాడు వెంకటేశ్వరరావు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సంతగుడిపాడు గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం పూర్వవిద్యార్థుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు పాఠశాలకు విలువైన వస్తువులను బహుకరించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్ నలబోతు వెంకటరావు రూ.1,26,000 రూపాయలు విలువచేసే డిజిటల్ స్క్రీన్, బొల్లి వెంకట కృష్ణారావు, బొట్ల బూదెయ్యలు వరుసగా 25వేలు, రూ.20వేలు విలువచేసే బహుమతులు అందజేశారు. నలబోతు శివశంకర్ ఆటో మేటిక్ టైమర్ బెల్, కొర్రపాటి వరలక్ష్మి 100 భోజనం ప్లేట్లు, ఎనుముల వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఒక బీరువా, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు 120 వ్యక్తిత్వ వికాస పుస్తకాలను అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కోసూరు నాగేశ్వరరావు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-రొంపిచర్ల : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంతగుడిపాడులో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ నలబోతు వెంకటరావు రూ.1.26 లక్షల విలువైన డిజిటల్ స్క్రీన్, బొల్లి వెంకట కృష్ణారావు రూ.25 వేల విలువైన ప్రథమ బహుమతులు, బోట్ల బూదెయ్య రూ.20 వేల విలువైన ద్వితీయ బహుమతులను అన్ని తరగతులకు అందజేశారు. అదేవిధంగా నలబోతు శివశంకర్ ఆటోమేటిక్ టైమర్ బెల్, కొర్రపాటి వరలక్ష్మి 100 భోజనం ప్లేట్లు, ఎనుముల వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఒక బీరువా, సంఘ సభ్యులు 120 వ్యక్తిత్వ వికాస పుస్తకాలను పాఠశాల విద్యార్థులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కోసూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ జరగనున్నట్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శారద అన్నారు. జడ్జి శారద మాట్లాడుతూ లోక్ అదాలత్ వేదికపై రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, ప్రి లిటికేషన్, ప్రామిసరీనోట్ వంటి కేసులను సులువుగా రాజీమార్గంలో పరిష్కరించుకోవచ్చన్నారు. చిన్నపాటి వివాదాలకు అమూల్యమైన సమయాన్ని కక్షిదారులు వృధా చేసుకోకుండా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ వేదికలు దోహదపడతాయన్నారు. రాజీకి ముందుకొచ్చిన వారు, ముందుగానే తమ కేసు వివరాలను, మండల న్యాయ సేవా కమిటీ సభ్యులకు గానీ, లేదా తమ సమీప పోలీస్ స్టేషన్లలో కానీ తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

గ్రామ కమిటీ నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని కొలనకొండ జనసేన పార్టీ గ్రామ కమిటీ సమావేశం తాడేపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు సామల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని కొలనకొండ గ్రామ నూతన కమిటీ నియామక పత్రాలను అందచేశారు. ఈ కమిటీలో 32 మందిని నియమించారు. అధ్యక్షులుగా లింగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కాకి నాగరాజు, బల్ల అశోక్, గొట్టిపాటి రాజేష్, ప్రధాన కార్యదర్శులు తాడిశెట్టి నాగేంద్రబాబు, చెక్క మారుతి, చింతల ప్రసాద్, గొట్టిపాటి గోపి మహేంద్ర, షేక్ అస్సలాం, కాట్రగడ్డ సామ్రాజ్యం తదితరులు ఉన్నారు.

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన కాకాని

విశాలాంధ్ర-అద్దంకి : టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని అద్దంకి పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకానిపాలెం వెంకటేశ్వరస్వామి దేవస్థానం పునర్‌నిర్మాణ కమిటీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి సోమవారం తిరుమలలోని చైర్మన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అద్దంకిలోని కాకానిపాలెంలో ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం పునర్‌నిర్మాణానికి టీటీడి నుంచి 3కోట్ల60లక్షలు నిధులు కేటాయిం చారు. ఆలయ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలయానికి గాలిగోపురం నిర్మాణానికి సంబందించి నిధులు కేటాయించాలని సుబ్బారెడ్డిని కాకాని కోరడంతో సోమవారం జరిగిన టీటీడి పాలక మండలి సమావేశంలో గాలిపోపురం నిర్మాణానికి నిధులు కేటాయింపునకు ఆమోదం పొందేలా చూడాలని వైవిని కోరినట్లు కాకాని తెలిపారు.

సామూహిక సీమాంతాలు

విశాలాంధ్ర - వేటపాలెం : పండంటి బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే ముర్రుపాలను తాగించాలని ఎసిడిపిఒ సుచిత్ర తెలిపారు. వేట పాలెం రోటరీ క్లబ్ ఆధ్వ ర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా రోటరీ కమ్యూనిటీ హాల్లో 32 మంది గర్భిణీలకు సామూహిక సీమం తాలు నిర్వహించారు. గర్భం ధరించిన మహిళ క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకొని పండంటి బిడ్డకు జన్మనివ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి పిలుపునిచ్చారు. బిడ్డ పెరుగుదల తల్లి గర్భం నుండే ప్రారంభం అవుతుంది కావున ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సంపూర్ణ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు బట్ట మోహన్ రావు అధ్యక్షత వహించారు. రోటరీ కార్యదర్శి ఏవి సురేష్. రోటరీ చార్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం, పూర్వపు అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు, కారంచేటి శివరామకృష్ణ, కొత్త వాసు, నున్న నాగేంద్రరావు, కారంచేటి స్వర్ణలత, విమల, అంగన్వాడీ కార్యకర్తలు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

రహదారి అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-పర్చూరు: జాతీయ రహదారి అభివృ ద్ధికి రైతులు సహకరించాలని బాపట్ల ఆర్డీఓ గంధం రవీం దర్ తెలిపారు. మండలం లోని ఉప్పుటూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం రహదారి అభివృద్ధికి భూముల ఇచ్చేవిధంగా రైతులతో అనుసంధాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని, అభ్యంతరాలు లేకుండా భూముల ఇవ్వాలని కోరారు. భూములు కోల్పోయిన రైతులు సమస్యలను అధికారులకు తెలిపారు. తహాశీల్దార్ కె.సంధ్యశ్రీ, డీఏఓ చరణ్, సర్వేయర్ సురేష్, జాతీయ రహదారి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

శ్మశానవాటికి స్థలాన్ని కాపాడాలి

విశాలాంధ్ర-అద్దంకి: ఉత్తర అద్దంకి ఊరచెరువులో ఆక్రమణలకు గురవుతున్న శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని పట్టణంలోని దామావారిపాలెంకు చెందిన ప్రజలు సోమవారం తహాశీల్దార్ సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేశారు. శ్మశానవాటికను 20 సంవత్సరాల నుంచి ఉపయోగించుకుంటున్నారు. గతంలో అప్పటి బాపట్ల ఎంపీ శ్రీరామ్ మాల్యాద్రి ఇచ్చిన నిధులతో ప్రహరీ నిర్మించారు. ప్రస్తుతం కొందరు వ్యక్తులు స్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో స్థానికులు సోమవారం తహాశీల్దార్‌ను కలిశారు.

ఓటరు లిస్టులో తప్పులు సరిచేయండి

విశాలాంధ్ర - చీరాల : ఓటరు లిస్ట్‌లో దొర్లిన తప్పులను సరిచేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబు రావు అన్నారు. సోమ వారం తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్ సురేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అచ్యుతుని బాబురావు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలోని జాన్ పేట పంచాయతీలో ఓటర్ల లిస్ట్‌లో కొన్ని తప్పులు దొర్లాయని అధికారులు సమీక్షించి సరిచేయలన్నారు. డిటీ సురేష్ మాట్లాడుతూ తక్షణమే ఓటర్ల లిస్టులో దొర్లిన తప్పులు సరి చేస్తామన్నారు.

నులిపురుగుల మాత్రల పంపిణీ

విశాలాంధ్ర - బల్లికురవ : జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10న మండలంలో జరిగే నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సిహెచ్ కృష్ణ మండల వైద్యాధికారి భారతి సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలకు ఆల్బెండజోల్ మాత్రలను స్కూల్ హెచ్‌ఎం, ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లకు అందజేశారు. డాక్టర్ మాట్లాడుతూ సుమారు 8000 ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆమాత్రల పంపిణీ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు,అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పిల్లల్లో నులిపురుగులు, రక్తహీనత నివారణకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమేష్ హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర - చీరాల : అక్రమంగా మద్యం రవాణా చేసిన నిషేధిత పొగాకు ఉత్పత్తులు కలిగియున్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సెబ్ సీఐ సోమయ్య అన్నారు. చీరాల పట్టణం రామ్ నగర్ వద్ద అక్రమంగా కారులో భారీగా తరలిస్తున్న గోవా మద్యం సీసాలను సెబ్ అధికారులు స్వాధీనం చేసుకుని కొత్తపేట సెబ్ కార్యాలయం వద్ద విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెబ్ సి ఐ సోమయ్య మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు గోవా నుండి కారులో చీరాలకు తీసుకొస్తున్న నూట పదిహేను ఫుల్ బాటిల్ మద్యం సీసాలను పట్టుకున్నామని కారును స్వాధీనం చేసుకుని అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని అన్నారు.నిందితులలో ఒక మహిళతో పాటు మరొకరిని అరెస్ట్ చేయడం జరిగిందని,మరొ ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ ఇతర రాష్ట్రాల మద్యాన్ని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకునే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారునాటు సారా,అక్రమ మద్యం అమ్మకాలు,నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న వారి సమాచారం ప్రజలు అధికారులకు ఇవ్వాలని కోరారు.అక్రమ వ్యాపారాలు మానుకోక పోతే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిడి యాక్ట్ లు పెట్టేందుకు వెనుకడబోమని హెచ్చరించారు.

సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి

విశాలాంధ్ర - వేమూరు : ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం వేమూరు నియోజకవర్గం వేమూరు మండలం పోతుమర్రులో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో పొందిన లబ్దిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేస్తూ వచ్చే ఎన్నికల్లో మీరందరూ అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఓటమి భయంతోనే మతి భ్రమించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం, వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై గ్రామాల్లోని ఇంటింటికీ తిరిగితే ప్రజలే చెపుతారని, రాజకీయ లబ్ధి పొందేందుకు ఆరోపణలు చేయటం సరికాదని ఆయన హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని మంత్రి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యల్లమాటి మోహన్, ఎంపీటీసీ,సర్పంచ్, వేమూరు సొసైటీ అధ్యక్షుడు గాజుల భానుప్రకాశ్, వైస్ ఎంపీపీ షేక్ బాజీ, పార్టీ నాయకులు చందోలు దేవిడ్ విజయ కుమార్, బొల్లిముంత ఏడుకొండలు, విష్ణుమొలకల వెంకటరెడ్డియ్య, కూచిపూడి బెన్ని, దున్నా మేరీస్ బాబు, సజ్జా వాసు, ఈపూరి బాబురావు, చందోలు బాబు, ఈపూరి బోయేజు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు

విశాలాంధ్ర - చీరాల : చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని జిల్లా ఇన్చార్జి కలెక్టరు సిహెచ్ శ్రీధర్ అన్నారు. 9వ జాతీయ చేనేత దినోత్సవాన్ని జిల్లా చేనేత, జౌళి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుంచి గడియారస్తంభం వరకు చేనేత కార్మికులు ప్లకార్డులు చేతబూని ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టరు శ్రీధర్ మాట్లాడుతూ చేనేతలను ఆదరించడానికి ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలని, చేనేత వస్త్రాల కొనుగోలుతో పరోక్షంగా నేత కార్మికులను ఆదుకోగలమని, ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమని అన్నారు. జిల్లాలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారని, నేత వస్త్రాలకు చీరాల ప్రాచుర్యం పొందిందన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ చేనేతలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నేతన్న నేస్తాన్ని సమర్థంగా అమలుచేస్తుందని 1905 కలకత్తా వేదికగా విదేశీ వస్త్రాలను వ్యతిరేకించడంతో నేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. నాటి నుంచి ప్రతిఏటా చేనేతలను గుర్తుచేసుకోవడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని రాష్ట్రంలో చేనేత రంగం కనుమరుగయ్యే పరిస్థితిలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రవేశ పెట్టారని అన్నారు. గడిచిన నాలుగేళ్లలో రూ.4 వేల కోట్లు నేతన్నల అభ్యున్నతికి ప్రభుత్వం ఖర్చు చేసిందని, చట్టసభల్లో ఇరువురి నేతన్నలకు అవకాశం కల్పించారని, నాలుగు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని సామాజిక న్యాయం దిశగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చేనేత సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రాజవర్ధన్, ఆర్డీఓ సరోజిని, చీరాల మండల తహాశీల్దార్ ప్రభాకర్, డీఓ సిహెచ్ ప్రశాంత్, జెడ్పిటిసి సభ్యురాలు పద్మిని, జాతీయ చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు ఎ.నారాయణ, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పోటీలో ఉంటా ఆశీర్వదించండి: పాలేటి

విశాలాంధ్ర - చీరాల : రాబోయే శాసనసభ ఎన్నికలలో మీ ఆశీస్సులతో పోటీలో ఉంటానని మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు అన్నారు. చీరాల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు పువ్వాడ వారి వీధిలోని పువ్వాడ రామకృష్ణ నివాసం వద్ద మాజీమంత్రి డాక్టర్ పాలేటి రామారావు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని ప్రజలు ఆశీర్వదిస్తే నా గెలుపును ఎవరు ఆపలేరని మీ మద్దతు కోరేందుకే వచ్చానని ఆశీర్వదించాలన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో పాలన గాడితప్పిందని,మీరు శాసనసభ్యుడుగా పనిచేసిన సమయంలో ఫైర్ ఆఫీస్ గేట్ వద్ద రైల్వే అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి పువ్వాడ వారి వీధి,కోట్ల బజారు, ముంతవారి సెంటర్ హైస్కూల్ రోడ్ లో వర్షపు నీరు నిలబడకుండా చర్యలు చేపట్టారని అన్నారు. 18వ వార్డులో అనేక అంతర్గత రోడ్లు డ్రైన్లు నిర్మాణం, వాటర్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టారన్నారు. అనేకమంది వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేయించారన్నారు. రానున్న ఎన్నికలలో మేమందరం మీ వెంటే నడుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి బాబురావు,చీమకుర్తి బాలకృష్ణ,పువ్వాడ కేశవరావు,విష్ణువర్ధన్ రావు, బదరీ,రాజేష్,రమేష్,మధు, నరసింహ,చిన్న శ్రీను, పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ నాయకుడు చంద్రమౌళి అస్తమయం

విశాలాంధ్ర - వేటపాలెం : సీపీఐ ఎంఎల్ నాయకుడు పసుమర్తి చంద్రమౌళి (70) అనారోగ్య కారణం వల్ల ఆదివారం మరణించారు. ఆయన భౌతిక కాయానికి పలువురు పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. గత 40 సంవత్సరాలుగా చీరాల ,వేటపాలెం పరిసర ప్రాంతాలలో అనేక చేనేత ఉద్యమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం సంస్మరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రజాతంత్ర చేనేత నాయకుడు కామ్రేడ్ భూషణ బాబు పాల్గొని ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేశారు. చేనేత మజూరి, చేనేత రక్షణ కొరకై పోరాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం (ఎంఎల్) నాయకుడు డి.వి.ఎన్ .స్వామి, ఎం ఎస్. ఎస్. సాయి, ఏ.ఐ.యాఫ్ టి.యు. రాష్ట్ర నాయకులు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు లలిత కుమారి, ప్రజాతంత్ర చేనేత రాష్ట్ర నాయకులు వార్త పేట సుబ్బారావు, సిపిఐ ఎంఎల్ నాయుని సుబ్రమణ్యం, గుత్తి హనుమంతరావు, జిలాని, రంగనాథ్ , లేళ్ల రమేష్, ఏరాసు దేవేంద్ర, ఏఐఎఫ్‌టీయు నాయకులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

చేనేత వస్త్రదారణలో జిల్లా అధికారులు

విశాలాంధ్ర - బాపట్ల : 9వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు చేనేత వస్త్రదారణలో సోమవారం స్పందన కార్యక్రమానికి హాజరైయ్యారు. స్పందన కార్యక్రమం అనంతరం చేనేత కార్మికులను డీఆర్వో లక్ష్మి శివ జ్యోతి, ఆర్డీవో గంధం రవీందర్ సన్మానించారు.

గుండెపోటుతో డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-మార్టూరు: భారీ వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ మార్గమధ్యలో గుండెపోటుతో మృతి చెందిన సంఘటన స్థానిక జాతీయ రహదారిపై రాజుపాలెం సమీపంలో జరిగినది వివరాలు ఎలా ఉన్నాయి తమిళనాడు రాష్ట్రానిలో నమ్మక్కల్ జిల్లాకు చెందిన బాలసుబ్రమణ్యం రాజం లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన కేఏ 01 ఏఎం 2491 నంబర్ గల గూడ్స్ వాహన డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో చెన్నై నుండి విజయవాడకు లోడుతో వెళ్తున్న సుబ్రహ్మణ్యం కు రాజుపాలెం సెంటర్ సమీపంలోని యలవర్తి కోల్డ్ స్టోరేజ్ వద్దకు రావటంతో గుండెపోటు వచ్చి స్టీరింగ్ పై పాలిపోయాడు. అది గమనించిన రెండవ డ్రైవర్ క్లీనర్ అప్రమత్తం కావడంతో రహదారిపై ప్రమాదం తప్పిందని అన్నారు. వాహన రెండవ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన ఎస్ఐ కమలాకర్ మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రధాని మోదీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న విజయవా డలో జరగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ బాపట్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు, సివిల్ సప్లైస్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ముఠా కార్మికులు విజయవాడ మహాధర్నాకు సన్నాహక భారీ మోటార్ సైకిల్ ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ మోదీ అధికారం చేపట్టి నాటి నుంచి కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్నారన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేసి పెండింగు క్లెయిమ్‌లు వెంటనే పరిష్కరించాలన్నారు. అసంఘటిత కార్మికులుగా ఉన్న ముఠా కార్మికులు, సివిల్ సప్లై, హమాలీ తదితర కార్మికులందరికీ పని భద్రత కల్పించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని తెలిపారు. సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, స్కీం వర్కర్ల జీతాలు పెంపుదల చేసి పెండింగ్‌లో ఉన్న జీతాలు కార్మికులందరికీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడీ హటావో - దేశ్ కి బచావో, సేవ్ పబ్లిక్ సెక్టార్ - సేవ్ డెమోక్రసీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరీముల్లా, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సన్నమూరి శ్రీనివాసరావు, కార్యదర్శి మామిడిబత్తుల అశోక్, ముఠా కార్మిక సంఘ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుబ్బారావు, రామాంజనేయులు, సివిల్ సప్లై హమాలీ నాయకులు ఉమా మహేశ్వరరావు,శ్రీను పాల్గొన్నారు.

ఫిర్యాదులు చట్టపరిధిలో పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : స్పందనలో వచ్చే అర్జీలు చట్టపరిధిలో పరిష్కరించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదులను చట్ట పరిధిలో నిర్ణీత కాలపరిమితిలో విచారణ చేసి బాధితులకు న్యాయంచేయాలని తెలిపారు. స్పందన అర్జీలు మళ్ళీమళ్ళీ పునరావృతం కాకుండా పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలను నిర్ణిత గడువులోపు పరిష్కరించని పోలీస్ అధికారులపై శాఖ పరమైన చర్యలకు ఉపక్రమించవలసి వస్తుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. 60 మంది ఫిర్యాదుదారులు పలు సమస్యలపై పిర్యాదులు చేశారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, స్పందన సెల్ ఎస్సై హరిబాబు పాల్గొన్నారు.

లోకేష్ యువగళంలో వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో కొనసాగుతుంది. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొంటూ సాగుతున్న లోకేష్ యాత్రలో బాపట్ల టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. కారంపూడిలో జరిగిన బహిరంగ సభలో నరేంద్రవర్మ పాల్గొన్నారు.

దేవాలయంలో చోరీ

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని అంబడిపూడి గ్రామంలోని అంకమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుడి తాళాలు పగలగొట్టి హుండీలోని సుమారు 10 వేల రూపాయల నగదును అపహరించుకు పోయిన ఘటన చోటు చేసుకుంది.సోమవారం ఉదయం గుడి తాళాలు పగలగొట్టి ఉండటంతో గ్రామస్తుల ఎస్సై వేమనకు ఫిర్యాదు చేశారు.ఎస్సై ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దళితులకు ఎమ్మెల్యే కోన తీవ్ర అన్యాయం

– జనసేన నేత నాదేండ్లకు వినతి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల నియోజకవర్గంలలో దళితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదేండ్ల మనోహర్‌కు మరుప్రోలువారిపాలెం గ్రామస్తులు విన్నవించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బిసి, ఎస్సీ,ఎస్టీ ఆత్మీయ సదస్సు గుంటూరులో సోమవారం జరిగింది. ఈ సంధర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీకుమారి ఆద్వర్యంలో బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం గ్రామానికి చెందిన పలువురు దళితులు నాదెండ్ల మనోహర్ లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడమని ప్రచారం చేసుకుంటున్నారని కానీ ఆచరణలో లేదన్నారు. మరుప్రోలువారిపాలెం గ్రామంలో జగనన్న ఇళ్ల పట్టాలు పంపకం కార్యక్రమంలో రెడ్డి సామాజిక వర్గంకు 80 శాతం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారన్నారు. అదేగ్రామంలో ఉన్న దళిత సామాజిక వర్గంకు కేవలం 20 శాతం మాత్రమే పట్టాలు ఇచ్చారన్నారు. గ్రామంలో 300 మంది ఉంటే కేవలం 6 గురికి మాత్రమే ఇచ్చి వెనక్కు తీసుకున్నారన్నారు. గ్రామంలో 50 డ్వాక్రా గ్రూపులు ఉంటే డ్వాక్రా యానిమేటర్స్ ఇద్దరిని ఎవరికి తెలియకుండా అగ్రకులాల వారినే నియమించారన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే కోన రఘుపతి దళితులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారన్నారు. మా గ్రామంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేయాలని గ్రామానికి చెందిన దాసరి ఏసుబాబు, సుధాకర్ మనోహర్‌ను కోరారు.

కుటుంబ ఆత్మహత్యకు అనుమతి ఇవ్వండి: బాధితుడు



విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఉద్యోగాల పేరుతో మమ్మల్ని మోసం చేసిన యాతం క్రాంతి అతని అనుచరులపై చర్యలు తీసుకోని పక్షంలో ఆత్మహత్య చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలంటూ చీరాల మండలం వాడరేవుకు చెందిన జాలే రూబేను కలెక్టర్‌ను స్పందనలో అభ్యర్థించారు. రెండు సంవత్సరాల క్రితం బ్యాక్లాగ్ పోస్టు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ చీరాల నియోజకవర్గంలో పలువురి వద్ద సుమారు 70 లక్షల రూపాయలకు పైగా అక్రమ వసూళ్ల దందాకు పాల్పడినట్లు తెలిపారు. ఎస్సీ నిరుద్యోగ యువతకు మాయమాటలు చెప్పి మోసం చేశా రని అన్నారు. ఫిర్యాదు చేసిన బాధితులను చంపుతా మంటూ బెదిరింపులకు పాల్పడుతున్నప్పటికీ పోలీసులు స్పందించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై జూలై 31న జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసి ఫిర్యాదు చేయగా తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశాలు ఇచ్చినా ఈపురుపాలెం ఎస్సై జనార్ధన్ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేరుతో ఫోర్జరీ ఉత్తర్వులు సృష్టించిన కేసును పోలీసులు కాలాయాపన చేస్తూ బాధితులకు తీవ్ర అన్యాయం చేస్తు న్నారని ఆరోపించారు. తమ సమస్యను పరిష్కరించని పక్షంలో తాడేపల్లిలోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంటి వద్దనే ఆత్మహత్య చేసుకుని చచ్చిపోతాము తప్ప మోసం చేసిన దుర్మార్గుల చేతిలో చావును కోరుకోవడం లేదని రూబేను తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

గడువులోగా అర్జీలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : స్పందన అర్జీలు గడువులోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.లక్ష్మీ శివ జ్యోతి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలు ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్పందన అర్జీలు, జగనన్నకు చెబుదాం అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవంలో భాగంగా నాలుగు తారాలుగా చేనేత వృత్తిలో కొనసాగుతున్న నేతన్నలు పృథ్వి వెంకటేశ్వర్లు, కె.వెంకట సుబ్బయ్య, చల్లా పన్నాగ భూషణంలను సన్మానించారు. అనంతరం నులుపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధించిన వాల్ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్‌రావు,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, పశుసంవర్దక శాఖ జె.డి హనుమంతరావు, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, మత్స్య శాఖ జె.డి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చేనేత దినోత్సవం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : చేనేత దినోత్సవం సోమవారం ఆరుంబాక చేనేత సహకార సంఘం భవనంలో సంఘ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా 2022-23లో అత్యధికంగా మజూరి పొందిన కందుల సుఖనాగలక్ష్మి కందుల శ్రీనివాసరావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకుడు కందుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చేనేత కార్మికులు కుటుంబ పోషణ సాధ్యం కాక ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుంటున్న తరుణంలో ఈ పని నేను నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న ఎందరో కార్మికులకు చేనేత సహకార సంఘాలు అండగా ఉంటాయన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీలు కాకుండా వారికి కూలి రేట్లు పెంచడం నేతలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు అవసరమైన కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు చేనేత రంగాన్ని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చేనేతపై ఉన్న జీఎస్టీని రద్దుచేసి కార్మికులకు మెరుగైన జీవన ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సంఘ సభ్యులు చేనేత కార్మికులను ఘనంగా సత్కరించారు. సంఘ సభ్యులు, నాయకులు దివి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక క్యాంపు కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రంలోని చేనేత కులాలను ఐక్యం చేసేందుకు చేనేత ఐక్య వేదిక పనిచేస్తుందని జాతీయ చేనేత ఐక్య వేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ శీలం వెంకటేశ్వర్లు అన్నారు.మండలం లోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలోని వీరయ్య నగర్ వద్ద జాతీయ చేనేత ఐక్య వేదిక క్యాంపు కార్యాలయం సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకటావు చేతులమీదుగా ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకటావు, శీలం వెంకటేశ్వరమ్మలు మాట్లాడుతూ చేనేత జాతి ఐక్యత కోసం కృషి చేసి చేనేతల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి చోటా రాజ్యాధికారం సాధించ లేకపోయిన చేనేతలకు అవకాశం ఉన్న చోటయినా ఐక్య కార్యాచరణ రూపొందించి అవకాశం ఇచ్చి రాజకీయంగా ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామప్రసాద్, సీపీఎం డివిజన్ కార్యదర్శి నలతోటి బాబురావు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులకు అల్పాహారం అందజేత

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా కలెక్టరేట్‌కు సోమవారం వచ్చే స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ సొసైటీ అల్పాహారం అందించారు. ప్రజాసేవలో నిరంతరం ప్రయాణించటమే రెడ్‌క్రాస్ లక్ష్యమని చైర్మన్ నారాయణ భట్టు తెలిపారు. రెడ్ క్రాస్ కార్యకర్త ఉయ్యూరు పురపాలక సంఘం కమీషనర్ పాయసం వెంకటేశ్వరరావు సహ కారంతో అల్పాహారం అందిచినట్లు తెలిపారు. బుర్లె రామసుబ్బారావు, డి.వి.రమణబాబు,జూలకంటి సత్యనారాయణ రాజు, మల్లెల వేణు, శ్రీ రామచంద్ర మూర్తి, గోపీకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాయుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రజా విప్లవ గాయకుడు మహాకవి ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి చెందిన నేపధ్యంలో ఆయన చిత్రపటానికి బాపట్లలో సోమవారం విసికె పార్టీ నాయకులు, దళిత సంఘాలు సోమవారం ఘన నివాళులర్పించారు. పాత బస్టాండ్ సెంటర్ ఎన్జీవో హోం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. గద్దర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆది వారం కన్ను మూయ దం చాలా బాధాకర మని వీసీకే పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగులగడ్డ చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు సలగల చంటి మాట్లాడుతూ నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమా పాటకు నంది అవార్డు లభించిందన్నారు. కారంచేడు మారణకాండలో దళిత పులులమ్మ అనే ఉద్యమ గీతాన్ని పాడి ప్రజలను చైతన్యపరచి ఉద్యమ వైపు నడిపించిన కవి గద్దర్ అన్నారు. మేకల ప్రతాప్, తలకాయల విజయ్ కుమార్, ఎంపీ రంజాన్, దగ్గు మళ్ళీ కిరణ్ , పొందుగల చైతన్య, రాజారావుపాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 412 / 2020

Between : UNION BANK OF INDIA, Pattabhipuram Branch, rep. by it's Manager,Guntur. ...Applicant
And
M/s. Rajyalakshmi Cotton Traders, rep. by its Proprietor,Uppu Rajya Lakshmi & Others. ...Defendants

To:
D-1:M/s. Rajyalakshmi Cotton Traders, rep. by its Proprietor- Uppu Rajya Lakshmi.
D-2:Uppu Rajya Lakshmi.
D-3:Uppu Sankar Rao, S/o. Lakshmaiah, All are R/o. Flat No.114, Rama Murthy Apartments,7th line, Brundavan Gardens, Guntur,
D-4:Uppu Satya Narayana, S/o. Lakshmaiah, R/o.Flat No.104, Panchavati Apartments, Sangadigunta, Guntur.
D-5:Rayani Vijaya Lakshmi, W/o. Late Koteswara Rao,R/o.Bank Colony, Kothapet, Vetapalem Mandal, Prakasam Dist.,
D-6: Kola Adi Narayana, S/o. Bala Ramaiah, R/o. Pandillapalli(Vil), Vetapalem Mandal, Prakasam Dist.,

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at 10.30am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 10-08-2023 to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM